COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

తేది: 06.04.2021

# ప్రభుత్వ నిఘా వ్యవస్థ ద్వారా అక్రమ వెంచర్లను అరికట్టాలి

వ్యవసాయ, పారిశ్రామిక భూములకు నాలా కన్వర్షన్, లేఅవుట్ అనుమతి తీసుకోకుండానే అక్రమ వెంచర్ల ద్వారా కొంతమంది రియల్టర్లు అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. లక్షలాది రూపాయలతో స్థలం కొనుగోలు చేసినా, ఇంటి నిర్మాణాలకు అనుమతులురాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాదు చుట్టు ప్రక్కల ప్రాంతాలతో పాటు, రాష్ట్ర వ్యాపితంగా రియల్టర్ల మోసాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. ప్రభుత్వ అధికారుల నిఘా, పర్యవేక్షణ లోపం వల్లనే ఈ అక్రమాలు పెరుగుతున్నాయి. అమాయక పేద, మధ్యతరగతి ప్రజలు మోసపోతున్నారు. రియల్ఎస్టేట్ రంగంపై ప్రభుత్వం నిఘా వ్యవస్థ ద్వారా నిరంతరం పర్యవేక్షించి, అక్రమ లేఅవుటు, నిర్మాణాలు చేసిన రియల్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుతాన్ని డిమాండ్ చేస్తున్నది.

కోవిడ్తో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైనప్పటికీ హైదరాబాదు చుట్టు ప్రక్కల ప్రాంతాలతో పాటు, నగరాలు, పట్టణాలు, మండల కేంద్రాలు మరియు గ్రామాల్లో భూమ్ ఉందని ప్రచారం చేస్తూ అనేక నిబంధనలు ఉల్లంఘిస్తూ రియల్టర్లు ప్రజలను మోసం చేస్తున్నారు. పచ్చని పొలాలు సైతం రియల్టర్ల చేతిలో చిక్కి యేళ్ళ తరబడి భూవినియోగం లేకుండా అక్రమ ప్లాట్లుగా మారుతున్నాయి. ఎలాంటి పర్మిషన్లు లేకుండా రాష్ట్రంలో 16 లక్షల ప్లాట్లు ఉన్నట్లు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుద్వారా తెలిపింది. అక్రమ లే అవుట్లు చేసి, బ్రోచర్లు వేసి, సైన్బోర్డులు పెట్టి, ప్రీలాంచ్, ఇన్స్టాల్మెంట్స్ పేరుతో వందలాది రియల్ఎస్టేట్ కంపెనీలు అనుమతి లేని ప్లాట్లను అమాయకులకు అంటగట్టి కోట్ల రూపాయలు కాజేస్తున్నాయి. దీంతో ఇంటి నిర్మాణ అనుమతులు, బ్యాంకు లోన్లు రాక కొనుగోలు దారులు మోసపోతున్నారు. ఈ వెంచర్లు వేసినవారిపై చర్యలు తీసుకోకుండా, కొనుగోలుదారులపై మాత్రమే ప్రభుత్వం చర్యలకు పూనుకుంటున్నది. ఇటీవల రంగారెడ్డి జిల్లాలో 75 కోట్లతో ఎఫ్టీఎల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలు కూల్చడం ద్వారా కూడా కొనుగోలు దారులే నష్టపోయారు. ఇలాంటి రియాల్టర్ల మోసాలను అరికట్టేందుకు అక్రమ రియల్ఎస్టేట్దారులపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

(తమ్మినేని వీరభద్రం)
కార్యదర్శి